# మహేశ్వరం పీఎస్‌ను సందర్శించిన రాచకొండ సీపీ





**హైదరాబాద్, క్విక్ టుడే :** రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీసు స్టేషన్లలో అధికారులు, సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ తరుణ్ జోషి ఐపీఎస్ ఈ రోజు మహేశ్వరం జోన్ పరిధిలోని మహేశ్వరం పోలీస్ స్టేషన్ సందర్శించారు. అదే విధంగా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మహేశ్వరం శివాలయంలో దర్శనం చేసుకుని, శివరాత్రి ఉత్సవాల బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అధికారులు సిబ్బందితో మాట్లాడి మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. స్టేషన్ లోని రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీ ల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ సునీత రెడ్డితో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాచకొండ కమిషనరేట్లో వివిధ పోలీస్ స్టేషన్లను సందర్శించిన సిపి తరుణ్ జోషి



నేరెడ్మెట్ మార్చ్07 ప్రభుత్వపీఠం : రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీసు స్టేషన్లలో అధికారులు మరియు సిబ్బంది పనితీరు,సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ శ్రీ తరుణ్ జోషి ఐపిఎస్ గారు ఈ రోజు మహేశ్వరం జోన్ పరిధిలోని మహేశ్వరం పోలీస్ స్టేషన్, సందర్శించడం జరిగింది. అదే విధంగా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మహేశ్వరం శివాలయంలో దర్శనం చేసుకుని, శివరాత్రి ఉత్సవాల బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు,అధికారులు మరియు సిబ్బందితో మాట్లాడి మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. స్టేషన్ లోని రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీ ల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ సునీత రెడ్డితో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగొద్దు



## రాచకొండ పోలీసు కమిషనర్ తరుణ్ జోషి

జూబ్లీహిల్స్, మార్చి7: శివరాత్రి ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని రాచకొండ పోలీసు కమిషనర్ తరుణ్ జోషి పేర్కొన్నారు. గురువారం శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా రాచకొండ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో సేవలు, సిబ్బంది పనితీరుపై సమీక్షించేందుకు మహేశ్వరం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన కమిషనర్ తరుణ్ జోషి మహేశ్వరం శివాలయంలో శివరాత్రి బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. శాంతి భద్రతలతో పాటు మహిళా భద్రతకు అత్యంత ప్రాధాన్యమివ్వాలని సూచించారు.